జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 1 | మే | 2025 ◆ పేజీలు : 5



## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఆదేశానుసారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ల సహకారంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ నైనది.ఈ కార్యక్రమానకి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గురువారం జిల్లా కాంగ్రెస్

మిగతా 2 లో...




# జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

- వేగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మిటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా

మిగతా 2 లో...

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాము
- గోదాం వినియోగంతో 100 మందికి జీవనోపాధి
- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:** రైతుని రాజులు చేయడమే తెలంగాణ ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని వైరా ఎమ్మెల్యే మాలో త్ రామదాసు నాయక్ అన్నారు. మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దానికి అనుగుణంగానే మండలంలో సొసైటీ ద్వారా మొక్కజొన్న కొనుగోలుచేస్తున్నట్లుఅన్నారు.సింగరేణి మండల పరిధి లోని ఆప్పాయిగూడెం గూడెం గ్రామపంచాయతీ పరిధిలో

మిగతా 2 లో...

## పదో తరగతి ఉత్తీర్ణతలో టాపర్ గా నిలిచిన ఇద్దరు స్నేహితులు



2 లో...

# కాల్వొడ్డు తీగలవంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
- మున్నేరు రిటైనింగ్ వాల్ ఇరువైపులా నిర్మాణం సకాలంలో నాణ్యతతో పనులు జరగాలి
- మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- న్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



2 లో...

# జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి,లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు. 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ,పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని హౌజింగ్ ఇంజనీర్లు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఉత్తీర్ణతలో టాపర్ గా నిలిచిన ఇద్దరు స్నేహితులు



ఎం.డి.హసీనా, ఊహాసమీర

**వేంసూరు ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఉన్న న్యూ సాంగ్ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు స్నేహితులు టాపర్లుగా నిలిచారు వేంసూర్ గ్రామానికి చెందిన వీరిద్దరూ ఒకే మార్కులతో విజయం సాధించుట విశేషం చిన్నప్పుడు నుంచి ఒకటో తరగతి నుండి స్నేహితులుగా ఉన్న హసీనా సమీరా అనే ఇద్దరు స్నేహితురాళ్ళు ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో 576 మార్కులతో విజయ బాట ఎగరవేశారు వీరిద్దరూ స్నేహంలోనే కాదు చదువులోని కూడా టాపర్లు గా నిలిచారు గ్రామం నుండి రేజర్ల లో ఉన్న న్యూ సాంగ్ స్కూల్లో చదువుకుంటూ తమ ఖ్యాతిని ఈరోజు అందరి ముందు ప్రదర్శించారు నిజంగా వీరిద్దరి స్నేహంతో పాటు చదువులో కూడా ఒకే రకమైన మార్కులు రావడంతో గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

గల మార్క్ఫెడ్ గోడౌన్ నందు మొక్కజొన్నల నిల్వ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఇటీవల మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే కు రైతులు వద్దనుండి కొనుగోలు చేసే మొక్కజొన్న పంట నిలువ చేసేందుకు ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ల తో మాట్లాడి రైతుల సమస్యలను వివరించడంతో మార్కెట్ గోడౌన్ లో మొక్కజొన్నలు నిలువ చేసుకునేందుకు అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి మండలం లో సుమారు 8000 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట సాగు చేశారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన సింగరేణి మండలంలో పోడు రైతులకు ప్రభుత్వం భూమి హక్కులు కల్పించింది. అట్టి వారి భూములలో సుమారు 5వేల బోర్లు వేయించడం వలన రైతులు మొక్కజొన్న పంటలు విపరీతంగా వేసి మంచి పంట పండించుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2400 రూపాయలకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుంది అన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవని మరల వర్షం పడితే రైతుల ఇబ్బందులు పడతారని ఉద్దేశంతో ఖాళీ ప్రదేశాల్లో అరబోసిన మొక్కజొన్నలను గోడౌన్ లోకి చేర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . రైతులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని ప్రతి రైతు వద్ద నుండి మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత గోడౌన్ సరిపోకపోతే అవసరమైతే జిన్నింగు మిల్లులో ధాన్యం నిల్వ ఉంచేలా ఏర్పాటు చేస్తామన్నారు. గోడౌన్ వద్ద రహదారి మార్గం అధ్వానంగా ఉందని త్వరలో ప్రతిపాదనలు పంపి బి టి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ గోదాము వినియోగంలోకి రావటంతో సుమారు 100 మందికి జీవనోపాధి కలుగుతుంది రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా పండించిన ప్రతి గింజకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ ఐ డి. జగదీష్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కారేపల్లి ఎస్సై బైరు గోపి, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ సీఈవో హనుమంత రావు, సిబ్బంది దమ్మలపాటి కృష్ణ, నాయకులు పెదపోయిన ఉమాశంకర్, దారావత్ వినోద్,మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, సర్పంచులు దండు ప్రవీణ్,బానోత్ హిరాలాల్, వీర ప్రతాప్ టోనీ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# కాల్వొడ్డు తీగలవంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి...

**ప్రజా జ్యోతి (ఖమ్మం టౌన్) ఖమ్మం ఏప్రిల్ :30** ఖమ్మం మున్నేరు నది పై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. గురువారం ఖమ్మం కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూ నిర్వసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్నేరు నది పై ఉన్న రాజీవ్ గృహకల్ప, రంగనాయక గుట్ట, ప్రకాష్ నగర్ చెక్ డ్యాం లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తిస్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పనులు జరగాలని అన్నారు. బైపాస్ నుంచి తీగల వంతెన వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న, చిన్న గ్యాప్ లు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, .మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్డు, నగరంకు సులుభతరం చేసే విధమంగా ఓవర్ నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ప్రత్యేక వెంచర్ తో భూ విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు పై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడువులోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణపనులు వేగంగా విస్తరించాలని అన్నారు. తీగలవంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్&బీ ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, మిషన్ భగీరద అధికారులు వాణి, పుష్పలత, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు జయచందర్, వినయేందర్ రెడ్డి, టి.ఎన్.ఓ.ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి

(మొదటి పేజీ తరువాయి...)

కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా లోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే ఉద్దేశంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం ,టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల సహకారంతో ఈ ప్రజా దర్బార్ కార్యక్రమమును నిర్వహించటం జరిగినదని ఈనాటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు వ్యవహరిస్తారని అన్నారు.తదనంతరం హాజరైన ప్రజలు,కార్యకర్తలు విజ్ఞాపన పత్రాలు అందజేశారని ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,ఈ ప్రజా ధ్బర్భార్ పేరును ప్రజావాణి గా మార్పు చేస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచి ఉద్దేశంతో ప్రజా సంక్షేమం కొరకు కార్యక్రమం తీసుకొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని అభినందించారు,అదేవిధంగా జిల్లా ప్రజలు,కార్యకర్తలు ఈ ప్రజావాణి కార్యక్రమమును వినియోగించుకోవాలని కోరారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ముందుగా ప్రజావాణి కార్యక్రమం తీసుకొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమం ఆశామాషీ కార్యక్రమం కాదని జిల్లా ప్రజలు సమస్యలపై కాంగ్రెస్ ఆఫీస్ కు వస్తారని అటువంటి సం,ప్రజా అవసర నిమిత్తం ఈ కార్యక్రమం తీసుకున్నారని , ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల దృష్టికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ద్వారా వివరించి సమ



స్యల పరిష్కరనకు పాల్పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కళ్ళెం వెంకట రెడ్డి,పసుపులేటి దేవేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి,కిలారి అనిల్,మహ్మద్ హాఫీజుద్దీన్, పులిబండ్ల చిట్టిబాబు,కంచర్ల వెంకటనర్సయ్య,మామిడి వెంకన్న,ధారావత్ బాబు, జిల్లా అధికార ప్రతినిధులు కల్వకుంట్ల గోపాల్, కర్నాటి రామారావు, జిల్లా కార్యదర్శులు చింతమల్ల రవి,బోజెడ్ల సత్యనారాయణ ,దామా స్వరూప,ఇజ్జగాని శ్రీలత,నర్రా భద్రకాళి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలూరి రవికుమార్,రంగా జనార్ధన్, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మత్కేపల్లి గ్రామంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు





**చింతకాని ఏప్రిల్ 30ప్రజాజ్యోతి ప్రతినిధి :** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు చింతకాని మండలంలోని మత్కేపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కె ద్రౌపతి గారు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామాల్లో పౌర హక్కుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పౌర హక్కుల గురించి గ్రామ ప్రజలకు తెలియజేసినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంక్షేమ శాఖ నుండి వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ప్రతి ఒక్క రూ సమానమేనని అనుకోవాలని ప్ర జల మధ్య భేదాభిప్రాయాలు ఉండకూడదని మీ గ్రామంలో ఏమైనా పేదభిప్రాయాలు గాని కుల దూషణలు గాని ఉన్నట్లయితే అధికారులకు తెలియజేయాలని కోరినారు అదేవిధంగా సం క్షేమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాల గురించి వివరించడం జరిగింది సర్పంచ్ కె ద్రౌపతి ఆర్ ఐ ఏకవీర, శివరామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రావు జిపిఓ మహేందర్ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఆశాలు గ్రా మ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను పరిష్కరించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చింతకాని,బోనకల్,వైరా,ఖమ్మం, రూరల్ మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పెద్దతండా వద్ద గల మార్క్ ఫెడ్ కు చేరుకొని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మార్క్ ఫెడ్ డీఎం శ్యామ్ కుమార్ కు గురువారం అందజేశారు.బొంతు రాంబాబు మాట్లాడుతూ... మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి బస్తాలు తరలింపు కోసం అవసరమైన లారీలు అందుబాటులో ఉంచాలని,కౌలు రైతుల పేర్లు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని,గోదాములు దగ్గర దిగుమతి ఆలస్యం పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వ్యవసాయ శాఖ మార్కెట్ గోదాములు యార్డులు ఉపయోగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేసి రాష్ట్రంలో ఎక్కువ దిగుబడి సాధించిందన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని, నెల రోజుల నుంచి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని తెలిపారు.సమస్యలను త్వరగా పరిష్కరించకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో మం త్రుల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన మార్క్ ఫెడ్ డీఎం విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే.మీరా సాహెబ్,దొండపాటి నాగేశ్వరరావు,రావుల రాజబాబు,ఉరడీ సుదర్శన్ రెడ్డి, నందిగామ కృష్ణ, చంద్ర వెంకట్రావు,వెంపటి వెంకటేశ్వరరావు,వీరయ్య, రైతులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి దంపతులు



**చింతకాని ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో పెంట్యాల లక్ష్మయ్య లక్ష్మీ దంపతుల కుమారుడు నవీన్ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి దంపతులు కిషోర్ తిరీష.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పెన్నం బ్రహ్మచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోతరపు సీతారాములు, మరియు మూడో వార్డు పూనాటి సుజాత భర్త కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీ సాగిన ఆటో యూనియన్ ఎన్నికలు

- ఆటో యూనియన్ విజేత గా మైసయ్య విజయం





**నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** కూసుమంచి–నేలకొండపల్లి ఆటో అడ్డా యూనియన్ ఎన్నికలలో మైసయ్య విజేతగా నిలిచారు. గురువారం ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఎన్నికలలో వడ్లమూడి మైసయ్య, నామవరపు వెంకన్న 'లు అధ్యక్ష పదవి కి పోటీ పడ్డారు. మొత్తం 74 ఓట్ల కు గాను 62 ఓట్లు పోలైయ్యాయి. వాటిలో మైసయ్య కు 39, వెంకన్న కు 23 ఓట్లు వచ్చాయి. 16 ఓట్లు మెజార్టీ తో అధ్యక్షుడు గా మైసయ్య విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి వడ్లమూడి నాగేశ్వరరావు. జానీభాషా లు ప్రకటించారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసు వీరబాబు, బల్లి వెంకన్న, బత్తుల రాజు, ఓర్పు వెంకన్న. బల్లి ఉపేందర్, బొజ్జ ఉపేందర్.దూదిపాల వెంకట్, వడ్లమూడి గోపి, ఎడవల్లి నాగేశ్వరరావు, గడ్డం నరేష్, మెలుగూరి మహేష్, దారేపల్లి శ్రీకాంత్, తేజావత్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## కాంపల్లి శేషగిరిరావుకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చింతకాని ఏప్రిల్ 30ప్రజాజ్యోతి ప్రతినిధి :** నాగులవంచ రైల్వే కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంపల్లి శేషగిరిరావు కి నివాళులర్పిస్తున్న చింతకాని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్స్ సర్పంచ్ కంభం వీరభద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొర్ర ప్రసాదరావు మండల కాంగ్రెస్ నాయకుడు ఆలస్యం బసవయ్య చింతకాని మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు రైల్వే కాలనీ మాజీ సర్పంచ్ పరిటాల యలమంద పాతర్లపాడు ఎక్స్ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య చింతకాని మండలం బీసీ సెల్ నాయకులు సట్టు వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వనం చిన్నప్ప, పాతర్లపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా శేషగిరిరావు కొత్తపెల్లి వెంకటేశ్వర్లు నెల్లూరి రమేష్ (సెంటర్) సిలువేరు సైదులు తదితరులు నివాళులర్పించారు.



## నారాయణలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం



**సత్తుపల్లి ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి )** సత్తుపల్లి నారాయణ పాఠశాల 10వ తరగతి ఫలితాలలో గర్వకారణ విజయంనిన్న విడుదలైన 10వ తరగతి ఫలితాలలో సత్తుపల్లి నారాయణ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.కంభంపాటి లాస్య శ్రీ 600కి 591 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంక్, పాఠశాలలో 1వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ చాటింది.సోఫియా జసింత 587 మార్కులతో పాఠశాలలో 2వ ర్యాంక్ సాధించింది.తాప్సిక శ్రీ పోల 586 మార్కులతో పాఠశాలలో 3వ ర్యాంక్ సాధించింది.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ,తమ విజయానికి తమ కృషి పట్టుదలతో పాటు తల్లిదండ్రుల అందించిన సహకారం మరియు ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల కృషి ముఖ్య కారణమని తెలిపారు.పాఠశాల యాజమాన్యం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం రామ్‌కీ , ఆర్.ఐ క్రాంతి ,ప్రిన్సిపల్ రామ్మూర్తి, కోఆర్డినేటర్ ప్రవీణ్ , అకాడెమిక్ డీన్ రవీంద్ర,10వ తరగతి ఇన్‌చార్జ్ క్రాంతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## విశ్వవాణి చర్చిలో వి బి ఎస్




**చింతకాని ఏప్రిల్ 30ప్రజాజ్యోతి ప్రతినిధి :** చింతకాని మండల కేంద్రంలో గల విశ్వవాణి ప్రార్థన మందిరంలో వేసవి సెలవుల సందర్భంగా చిన్నపిల్లల కోసం వెకేషన్ బైబిల్ స్కూల్ (వీబీస్ )తరగతులు నిర్వహించారు.గ్రామంలోని చిన్న పిల్లలందరికీ చక్కటి నాటికలు,పాటలు,కథల ద్వారా ఆధ్యాత్మిక జీవితం గడపడానికి ప్రేమ, నీతిని, మంచి నడవడిక, పిల్లలకు బోధించారు.అనంతరం పిల్లలకి బహుమతులు, రుచికరమైన భోజనం అందించారు,ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవ. పి.విజయకుమార్,సండే స్కూల్ టీచర్లు, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో రైల్వే కాలనీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మృతి



**చింతకాని ఏప్రిల్ 30ప్రజాజ్యోతి ప్రతినిధి :** చింతకాని మండల పరిధిలోని రైల్వే కాలనికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కోపెల్లి శేషగిరిరావు (41) గురువారం తెల్లవారు జామున ఆత్మహత్య చేసుకోవడం పట్ల కుటుంబికులు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాని పోస్ట్ మార్టం నిమిత్తం గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించడం జరిగింది. సంఘటన స్థలాని చింతకాని ఎస్సై వేరేందర్ పరిశీలించినారు.విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయి అని చెప్పడం జరిగింది. అటు శేషగిరిరావు మరణం పట్ల చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసినారు, శేషగిరిరావు మరణం వెనుక ఎంతటి వారు ఉన్న వారిని ఉపాక్షిచేదిలేదు వారికి శిక్ష పడే విధంగ చేస్తామని కుటుంబికులకు హామీ ఇవ్వడం జరిగింది

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభం

- ప్రారంభించిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ దంపతులు
- క్యాన్సర్ ను నివారించేందుకే ఈ వ్యాక్సిన్
- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతి



**బోనకల్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమం గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంను బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ భానోత్ కొండ దంపతులు ప్రారంభించారు. హెచ్ పి వి వైరస్ ద్వారా సోకే గర్భ కోశ క్యాన్సర్ నివారణ కొరకు ఈ వ్యాక్సిన్ ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి అన్నారు. ఈ వ్యాక్సిన్ ను 14– 15 సంవత్సరాల ఆడపిల్లలకు వేయటం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్య, నర్సింగ్ ఆఫీసర్స్ ఉదయ్ శ్రీ, అనూష, ఫార్మసిస్ట్ రాదాలత, ఏఎన్ఎం సరస్వతి, ఆశ కార్యకర్తలు మరీదు లీల, దుర్గ, గద్దె తులసి, విజయ పాల్గొన్నారు.

## కార్మికుల పోరాటంతోనే సాధించిన విజయం మేడే

- బోనకల్ ఉప సర్పంచ్ బానోతు కొండ
- మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్

**బోనకల్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):**కార్మికుల పోరాటంతోనే సాధించిన విజయం మేడే అని బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ అన్నారు. నేడు శుక్రవారం జరిగే 140వ మేడే సందర్భంగా కార్మికులు, కర్షకులు, శ్రామికులు కదలి రావాలని బోనకల్ మండలం భవన నిర్మాణ రంగం మాజీ నాయకులు, ప్రస్తుత బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం బానోతు కొండ తో పాటు సిఐటియు నాయకులు గుగులోతు నరేష్, బోయినపల్లి వీరబాబు, తెల్లాకుల శ్రీనివాస్, ఉప్పర శ్రీను, బిల్డింగు నిర్మాణ రంగం మండల నాయకులు బుజ్జి మేస్త్రి, షేక్ సిలార్ తదితరులు గ్రామంలోని భవన నిర్మాణ రంగం కార్మికులను, ఆటో కార్మికులను కలిసి మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ.. మేడే అంటే ప్రపంచ కార్మికులకు పెద్ద పండగ అని ఆరోజు అన్ని రంగాల కార్మికులు మే డే ఉత్సవాల్లో పాల్గొని ఆరోజు పనికి వెళ్లకుండా పండగలాగా చేసుకోవాలని, మేడే అంటే కార్మికుల పోరాట ఫలితంగా సాధించిన విజయం అని, కార్మికులందరూ ఐక్యంగా పోరాడితేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు,మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ... బోనకల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆఫీసు నుండి సిఐటియు ఆఫీసు వద్దకు ఎనిమిది గంటలకు ర్యాలీ మొదలవుతుందని ఆ ర్యాలీలో అందరూ పాల్గొని సిఐటియు కార్యాలయం వద్ద జరిగే మేడే జెండా పండుగలో అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగ నాయకులు షేక్ మీరా, గుంటి శ్రీను, పర్సబోయిన శ్రీను, నిర్మాణ రంగ కార్మికులు, ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీకాంత్, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

- సర్పంచ్ దండు ప్రవీణ్, కార్యదర్శి కృష్ణవేణి



**కారేపల్లి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:** విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలతోనే సాధ్యపడుతుందని సెలవుల్లో ఇండ్ల వద్ద ఎండ వేడిమి కి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి బి. కృష్ణవేణి అన్నారు. సింగరేణి మండలం అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నందు చివరి రోజైన గురువారం ముగింపు కార్యక్రమం ప్రిన్సిపాల్ సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ అంశాల్లో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులను అందజేశారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా స్ప్లాష్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ – 2026 కార్యక్రమాన్ని ఏప్రిల్ 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు మైనార్టీ స్కూల్ నందు నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆరు మైనార్టీ పాఠశాల లోని 139 విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్బాల్, షటిల్, అథ్లెటిక్స్, వివిధ రకాల ఆటలను నేర్చుకున్నారు. ఆయా పాఠశాలల పి ఈ టి లు, పిఈడీలు విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలను, మెలకువలను, ఆట తీరు పై తర్ఫీదు ను ఇచ్చి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, కుంటలు నీటి ప్రదేశాల వద్దకి వెళ్లవద్దని సూచించారు. ప్రధానంగా పెరుగుతున్న ఎండ వేడిమి ప్రభావం వల్ల చిన్నారుల ఆరోగ్య పరిస్థితి క్షీణించే అవకాశాలు ఉందన్నారు. ఉదయం సాయంత్రం వేళలలో ఆటలలో పాల్గొని మధ్యాహ్న సమయంలో ఇళ్ల వద్దనే ఉండాలని తెలిపారు. విద్యతోపాటు క్రీడలు నేర్చుకుంటే వ్యక్తిగతంగా గుర్తింపు రావడమే కాకుండా దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావచ్చు అన్నారు. క్యాంపులో నేర్చుకున్న ఆటలను తమ భవిష్యత్తులో ఆయా ఆటల్లో గుర్తింపు తెచ్చుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు విద్యార్థులు మానసికంగా శారీరకం గా ఎదగడానికి చాలా అవసరమని, క్రీడల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్ సి అరుణ కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐ పదవి విరమణ

- ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం క్రమశిక్షణతోబాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న అధికారి ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లరావు కు సిఐ సమక్షంలో ఆత్మీయ వీడ్కోలు పలికేందుకు విచ్చేసిన సహచర ఉద్యోగుల పోలీసు అధికారులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసి పై అధికారులు మన్ననలు పొందుతూ ఈరోజు వరకు వృత్తి లో ఎటువంటి రాగద్వేషాలు లేకుండా చతనైనంత మేరకు ప్రజాసే తన కర్తవ్యం గా ఉద్యోగాన్ని ఆస్వాదించిన వెంకటేశ్వర్లు ఇకపై భవిష్యత్తులో మిగిలిన శేష జీవితాన్నిఈ వర్గంలోని పదవీ విరమణ శుభాకాంక్షలు లో ఒకటి ఖచ్చితంగా ఎవరి ముఖం లోనైనా చిరునవ్వును తెస్తుంది, మీకు దక్కిన ఈ అర్హమైన పదవీ విరమణకు శుభాకాంక్షలు.జీవితకాలపు అద్భుత సాహసం ప్రారంభం కానీయండి.మీరు మన స్వేచ్ఛను కాపాడటానికి ప్రతిరోజూ చాలా కష్టపడ్డారు, కానీ ఇప్పుడు మీ స్వేచ్ఛను ఆస్వాదించే సమయం వచ్చింది. జీవితంలోని ఈ ఉత్తేజకరమైన కొత్త దశకు శుభాకాంక్షలు.ఇన్నేళ్లుగా మీరు చేసిన సేవలకు ధన్యవాదాలు. మీరు మీ సమాజానికి నిజంగా ఎంతో మేలు చేశారు. మీరు చక్కగా సేవ చేశారు! మీరు కష్టపడి సంపాదించుకున్న పదవీ విరమణ సంవత్సరాలను ఆస్వాదించండి.ఇన్నేళ్లుగా మీరు చేసిన సేవలకు, ఈ పట్టణానం లో నివసించడానికి సురక్షితమైన ప్రదేశంగా తీర్చి దిద్దినందుకు మీకు ధన్యవాదాలు. మీకు మా శుభాకాంక్షలు మీతో కలిసి పనిచేయడం ఒక అద్భుతమైన అనుభవం, అంతకంటే మంచి స్నేహితుడు. మీ అంకిత భావానికి, మద్దతుకు ధన్యవాదాలు.నీకు లభించిన ఈ కొత్త స్వేచ్ఛను ఆస్వాదించు. నువ్వు దానిలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నావు. నువ్వు మా మధ్య ఉద్యోగంలో లేకపోవడం మాకు నిజంగా లోటుగా ఉంటుంది.మనం కలిసి షిఫ్ట్ లో ఉన్నప్పుడు నాకు ఎప్పుడూ సురక్షితంగా ఉన్నట్టు అనిపించేది. ప్రమాదం ఎదురైనా సరే, ఎల్లప్పుడూ నాకు అండగా ఉన్నందుకు ధన్యవాదాలు.మీరు ఎల్లప్పుడూ ఉత్సాహాన్ని నిలబెట్టడంలో అద్భుతమైన పద్ధతిని కలిగి ఉండేవారు. మీ పదవీ విరమణ ను ఆస్వాదించండి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ ట్రాఫిక్ ri అప్పల నాయుడు Si లు రవికుమార్ రాము అమీర్ అలీ సాగర్ లు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థుల ఘన విజయం

- చింతకాని/బోనకల్ మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో తొలి మూడు స్థానాలు కైవసం
- చింతకాని మండలంలో ద్వితీయ స్థానం కైవసం






**చింతకాని ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి:**నిన్న విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నాగులవంచలోని శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు ఘనత తీసుకువచ్చారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో చింతకాని మరియు బోనకల్ మండలాల్లో తొలి మూడు స్థానాలను కైవసం చేసుకుని విశేష విజయాన్ని నమోదు చేశారు. అదేవిధంగా చింతకాని మండల స్థాయిలో రెండో స్థానాన్ని సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారు.పాఠశాలకు చెందిన బి. అభిషేక్ 576/600 మార్కులతో అద్భుత ఫలితం సాధించగా, డి. సాయి కృష్ణ 568/600, వి. పవన్ కుమార్ 567/600, టి. శ్రీవిద్య 561/600, కే. వర్షిత 556/600, ఎన్ లోహిత సన. 554/600 మార్కులతో మెరిసి టాప్ ర్యాంకుల్లో నిలిచారు. 33 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100% రిజల్ట్ ను సాధించారు. 33 మంది విద్యార్థుల్లో 26 మంది 500 పైగా మార్కులు సాధించగా, నలుగురు 450 పైగా మార్కులు సాధించగా ముగ్గురు 430 మార్కులు పైగా సాధించడం జరిగింది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థ బోధన, తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి కారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు ఇనుకుల దివాకర్ రెడ్డి, వాహిని, తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ రామారావు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినీలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, నాణ్యమైన బోధనకు ఈ ఫలితాలు నిదర్శనమని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ గ్లోబల్ హైస్కూల్ మరోసారి ఉత్తమ ఫలితాలతో ప్రాంతంలో తన ప్రత్యేకతను చాటుకుంది.

## ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌కు

# ఆర్యవైశ్య మహాసభ శుభాకాంక్షలు



**కల్లూరు, ఏప్రిల్ 30: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర్ టి.ఎస్. ఐఏఎస్ ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాల్ రావు (సూరి), ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ పాల్వాయి వెంకటేశ్వరరావు, జవ్వాజి వీరాంజనేయులు పాల్గొన్నారు. వీరితో పాటు స్టేట్ కౌన్సిల్ సభ్యులు, చింతకాని మండల అధ్యక్షులు నాగుబండి వెంకటనారాయణ, రఘునాథపాలెం మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, మధిర మండల సెక్రెటరీ కాజా చక్రధర్, జిల్లా సభ్యులు ధనుంజయ రావు, రామకృష్ణ, చెడే రామకోటేశ్వర రావు తదితరులు హాజరై నూతన కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు. ఈ భేటీలో మహాసభ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ఆర్యవైశ్యుల అందరికీ సమగ్రంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా సమాజ అభివృద్ధి కోసం ఆర్యవైశ్య మహాసభ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆశీస్సులు, మార్గదర్శనం, సహకారం అందించాలని విన్నవించారు. నూతన కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఐఏఎస్ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు మహాసభ ప్రతినిధులు తెలిపారు.

## గాదెపాడు గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం


- పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ.
- సర్పంచ్ రంజిత్ కుమార్.



**కారేపల్లి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గాదెపాడు గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు . ఈ సమావేశంలో జిపిడిపి ప్లాన్ తయారు చేయడం జరిగింది, గ్రామపంచాయతీలో ఎటువంటి కార్యక్రమాలు చేయాలి పంచాయతీకి ఎంత నిధులు వస్తున్నాయి వాటికి తగ్గట్టు అభివృద్ధి పనులు చేయాలని సమావేశంలో తీర్మానించారు . గ్రామ పంచాయతీ పరిధిలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే వర్షాకాలంలో నీరు ఎక్కడెక్కడ అయితే నిలువ ఉంటాయో ఆ ప్రదేశాలలో మట్టి నింపి వాటిని పూడ్చే విధంగా కొన్ని గ్రావెల్ రోడ్డులు పోసే విధంగా తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలోని స్మశాన వాటికను వినియోగంలోకి తేవాలని గౌరవ పాలకవర్గం స్మశాన వాటికను సందర్శించి దాని యొక్క మరమ్మత్తులను చేయాలని తీర్మానం చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధి కి ఫ్రీజర్ బాక్స్ తేవాలని పాలకవర్గం తీర్మానం చేసింది. ఈ సమావేశానికి ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, వార్డు మెంబర్లు భూక్యా వీరమ్మ, భూక్య కిషన్, మానుకొండ జానకమ్మ, భూక్య ధనలక్ష్మి, కల్తీ నాగేశ్వరరావు, ఉన్నాం ఉమా, సెక్రెటరీ వాంకుడోత్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ





**నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని పైనంపల్లి గ్రామంలో ఒకటో తరగతి నుండి ఐదవ తరగతి వరకు గల విద్యార్థినీ, విద్యార్థులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కి చెందిన మచ్చ నాగరాజు, గాయత్రి ల ఐదవ వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులకు సమ్మర్ వేకెషన్ క్లాసులకు ఉపయోగపడే విదంగా వారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, షార్ప్నర్స్, ఎరైసర్ లు పంపిణీ చేసారు. నాగరాజు హైదరాబాద్ లోని డీపెన్ ఏఐ సాఫ్ట్వేర్ కంపెనీ లో సాఫ్ట్వేర్ ఉద్యోగి గా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ నాగరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే "ఉజ్వల భవిష్యత్" ఉంటుందని చదువుతో విద్యార్థులు ఎల్లలు దాటవచ్చని చిన్నవయసు నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తెలియజేసారు. ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల నరేష్, బీజేపీ మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, ది రిహాబిలిటేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వర రావు గౌడ్, ఉత్తమ విద్యాసేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, బొడ్డు ఉషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి

- సంతూర్ వారి సౌజన్యం లో భాగంగా ఇంటింటికి చేరి సంచల పంపిణీ
- సంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా వెల్లడి.





**నేలకొండపల్లి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని సంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా వెల్లడించారు గురువారం ప్లాస్టిక్ రహిత నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు సంతూర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఇంటింటికి చేత సంచల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ముందుగా గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి అనంతరం జరిగిన సమావేశంలోసంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా పెరిగిందని దానివల్ల భవిష్యత్తు తరాలకు ఆటకం ఏర్పడుతుందని ఇప్పటికైనా ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ,సంతూర్ డిస్ట్రిబ్యూటర్ మాటూరి సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ మహేష్, సెక్రటరీ సంపత్ పాలకవర్గ సభ్యులు చింతమల్ల సింధు, కూరాకుల ప్రమీల, తోట వాసు, సోడేపొంగు ఈశ్వరి, కూచుపూడి శ్రీదేవి, రేపాకుల రాంబాయమ్మ, వంగవీటి పవన్ కుమార్, సామర్ల కోటేశ్వరరావు, రాయపూడి రోహిత్, కాసాని వెంకటమ్మ, కోడిరెక్క వినోద్, మన్నే సుప్రజ మరియు గ్రామ పెద్దలు, రామారావు , కేవ్ రెడ్డి ,సూరయ్య వెంకటేష్, ప్రశాంత్, సందీప్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమీట్లో బోనకల్ క్రీడాకారులు

- పాల్గొన్న సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు షేక్ ఆజ్గర్, వరికల్లు వెంకటస్వామి

**బోనకల్, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి ):** యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమీట్లో బోనకల్ కు చెందిన సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు షేక్ అజ్గర్ , వరికల్లు వెంకటస్వామి పాల్గొన్నారు.గురువారం హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమ్మిట్ లో అజ్గర్, వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సమ్మిట్ లో తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు మంచి స్థానం ఉంటుందని ప్రతి క్రీడాకారులను తయారు చేయటంలో తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని, తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ విజయవంతంగా నడిచిందని శివసేన రెడ్డి తెలియజేశారు. దీనికి ముఖ్య అతిథులుగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి కిషోర్, గోపీనాథన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , తెలంగాణ స్పోర్ట్స్ అడ్వైజర్ జితేందర్ రెడ్డి, తెలంగాణ గవర్నమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, స్పోర్ట్స్ శాఖ జయసిరంజన్ ఐఏఎస్ , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ విసి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి , పుల్లెల గోపీచంద్ , ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇస్మాల్ బేగ్ , ఓఎస్డి నర్సయ్య , గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మధు, స్పోర్ అథారిటీ పి ఆర్ ఓ సురేష్, క్రీడల శాఖ అధికారులు, యంగ్ ఇండియా ఫిసికల్ ఎడ్యుకేషన్ , స్పోర్ట్స్ యూనివర్సిటీ అధికారులు వివిధ క్రీడాంశాఖలకు చెందిన కోచులు, క్రీడాకారులు ఈ సమ్మిట్ లో పాల్గొన్నారు. బాల్ బ్యాట్మెంటన్ క్రీడను సీఎం కప్ లో చేర్చినందుకు గాను ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ క్రీడల కోటాలో చేర్చడం గురించి అభ్యర్థించారు. దానికి శివసేన రెడ్డి సానుకూలంగా స్పందించారు , భారతదేశ చిత్రపటంలో తెలంగాణ నుంచి ప్రతి క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం అనేది ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి క్రీడను, ప్రతి క్రీడాకారులను గుర్తిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

